సైఁ! నాతో మీరేం ఆడతారు? పదిలాల్‌కు కూత! బిళ్ల మార్ అయితే, మావొడ్లో దానిమ్మపం డిచ్చేస్తాను. మీరేమిస్తారు? యిదిగో బుల్లాడా, నేనుగెలిస్తే బిళ్ళాకఱ్ఱా ఊడలాక్కుంటా, సైఁయే- అని వాళ్లను కవ్వించి ఒకడు ఒకడు చెల్లగా ఒకడిని ఓడగొట్టి, కోపు కొట్టుకుంటూ, మళ్ళీ రేవుదాకా పరుగెత్తుకుంటూ వచ్చింది. వెనకాత్తే పిల్లలందరూ కూతపెట్టుకుంటూ వచ్చారు వాళ్ళని గిర వాటువేసి, పాయలోకిపోయి, మొగం కడుక్కొని, రొప్పు దీర్చుకుంటూ అద్దరికి జూస్తూంది. అప్పటికి బండి జాడా లేదు. ఆడుకుంటున్నంతసేపూ, అటుకేసి ఓ కన్నేసి ఉంచింది. కనుక, వాళ్ళు, అనుకుంటూ ఇంటికి వచ్చేసింది.

గుమ్మంలో తండ్రి కనిపించాడు.

'చూశావ్ నాన్నా వాళ్ళింకా రాలేదు!' అంది.

"యింకేం వస్తారు వేళ మించింది."

"మరి రాకపోతే యెట్లా నాన్నా! వాళ్ళకోసం అప్పచ్చులూ అవీ వండుకున్నాంగదా! వాళ్ళకు వడ్డించకుండా మనం తింటామా?"

"మధ్య నీకూ నాకూ యీ తాపత్రం?"

అసలు వారికిలేదు. అవధాన్లుగారు, హాయిగా భోం చేసి బబ్బున్నాడట! ఆయనకేం. మహారాజు."

"ఒకవేళ బయలుదేరి దారిలో యెక్కడన్నా చిక్కడారేమో! అంతేగాని, పెద్దమనుషులు మాట తప్పు

'ఓం- నిరభ్యంతరంగా!' అనడమేమిటి, గుర్రు కొట్టడమేమిటి!...

తూరుపు తెల తెలవారు తూండగా, కాని, అన్నప్పకు మెలకువరాలేదు? కార్యాలు ముగించుకుని,- చెట్టున ఆరిన పొడిబట్టా కట్టుకుని, భావి దగ్గరనుంచి, యింటి ఛాయలకు వచ్చేసరికి, వసారాలో, రంగడు ఎదురైంది. దణ్ణం పెట్టింది' అలా ఒక్కసారి పరాకాయించి చూసి, మెప్పుగా తలఊగించి, తోయ్యాలి చిరుసానబెట్టిన అనంగుని మోహన బాణమోయనన్ అని మనసున కూని రాగం దీసి, 'ఏం రంగా!' అన్నాడు. రంగడు ఉలికి పడ్డది! ఒకరినొకరు యింతకుముందు చూసిన పుణ్యాన బోలేదు, తానని ఎలా గుర్తుపట్టారో? దానికేంగాని, ఘుమ ఘుమ లాడుతూ ఉంటాడేమో అనుకుంటే, చూడ గానే కస్సు మనకుండా, కన్నబిడ్డను పలుకరించినట్టు పలుక రించాడేమిటి?—

అన్నప్ప అనుకున్నాడు కదా! ఏ కులాన పుట్టితే నేం, ఇది వున్నచోట సిరివుండటం తథ్యం! తామిద్దరూ ఒక్క తల్లికడుపున పుట్టకపోయినా రామశేషుకు, ఇలాటి చెల్లెలు అమరబట్టే ఏటపడ్డవాడు ఎదురీది ఒడ్డు ఎక్కాడు; ఇది అంతా దీని చలువే!

మనిషి మళ్ళీ నీళ్లోసుకున్నట్టుంది; పూవుల పొట్లం లాగుంది.

"అమ్మాయ్! వచ్చి ఎంత సేపయిందేమిటి?"

పడేసరికల్లా మొగం చూపించలేక నేల కంటుకుపోయినా,- అంతా ఆకలింపుచేసి కున్నాడు, ఏం తోణకలా! పోగా, అప్పుడు ఏమన్నడం?

"ఎందుకే శోకాలు? గుళ్లోకెళ్ళాం, దేవుడికి దణ్ణమెట్టాం? పెసాదం పెడుతున్నారు, మనం చేజాపాం, కూసింత వెనకా ముందూ కాని, మనకూ ముట్టక బోతుందా, వరసతిరిగి రావడంతో, ఎప్పుడో మనోంచూ వస్తుంది. మరేం అనుకున్నా బ్రమతే- దేశం మయ్యాన ఉంటూన్నా దేవుడి గుళ్ళో ఉన్నట్టూంటే, దిగులూ చింతా ఉండదు! మన బాగోగులన్నీ ఆరే జూసుకుంటారు!"

ఆ మనిషల్లా అంటూంటే - గుళ్లో లెంపలేసుకున్నట్టుంది. ఆరతి కళ్ళకద్దుకున్నట్టుంది. ఆ పొద్దేళ మరో పుటక బుట్టాను..."

—యిలా చెప్పుకుపోతూనే ఉంది. యింతలోనే చింతాలు రానేవచ్చాడు; మాటల్లోపడి, వీళ్ళిద్దరూ, అత్రగాడి రాక గమనించలేదు,—

—"మరో పుటక పుట్టడంతో ఏదో మాత్యం ఉందట, వారికి మనవ్వులేసుకుంటున్నవా, ఆ కులపోరు పుట్టిందందుకోసమేగా-" అన్నాడు చింతాలు. ఆ అనడంలో, యద్దేవా లేదు; లేకపోగా, అనేతీరులో వినయం ఉంది, ఆచూపులో, పండిన అమాయికత్వం ఉంది; అయితే వాలకంలో అలం గంగి గోవైనా, వనరులో

బస్! యింకేఁ కావాలి! బర్తరఫ్! నాయుడూ, నీవు అవ్వల్ దర్జా అఫ్సర్ వు!

మామూల్ బందూక్ వాలావు కావు: తల్ వార్ కి తేజీ ఉన్నట్లు అఖల్ కికూడా ఉండాలి:– నీకు అది లేదు: రహమ్ అంటే నీకు అర్థం తెలియదు: పోనీలే! పటాలంలో మన తరఫీయత్ ఏమిటి?– ఎదురుగుండా, బందూక్ పట్టుకొచ్చినవాడు దుష్మన్; వెంటనే గోలీమార్! అది, మొకదమా అనుకో!– చూడు నాయుడూ, సింగ్రామ్ వేరు, సంసార్ వేరు: యీసంగతి నీకు తెలుసునా? ఎవడన్నా ఓ మనిషి నీ దగ్గరకు,– వచ్చి,– నేను మహారాణిగారి భర్త నంటే – వెంటనే నమ్మేస్తావా,– సల్యూట్ చేస్తావా? దిమాకె గల్తీ అనుకోవూ! – అతి మంచితనంకూడా, అలాటి ఒకరఖం పిచ్చే,– నీ అల్లుడిలాటి వాళ్ళకి పుటకతో అంటుకుంటుంది– నీకు యిలాటివాడు తగలడం,— యిదే మొదలుకాదూ, పోల్చుకోలేక పోయినావ్!

మన, లా, ఏం చెపుతుంది?

ఎదుటివాడి ఫుంఢాకోర్ తనం, ఋజువు కావాలి– అప్పుడు వాడిని ముద్దాయి క్రింద కట్టాలి! అంతేకాని, నోటి మాటమీద వ్యవహారం నడుస్తుందా? నడుస్తే–లా ప్రకారం అది, చెల్లుతుందా? నాయుడూ, నీవు ఒకటికి మూడు తప్పులు జేశావ్. అదిగో పులి అంటే యిదిగో తోకన్నావ్! దున్నపోతు యీనిందంటే, దూడను కట్టేయమన్నావ్! దూడ గడ్డికోసం తాడిచెట్టెక్కావ్! సమ్ఝా?

అల్లుడంటూ రావడం అంటూ వచ్చినా, యీతరానికేం యిరకాటం ఉండదు. యింకఆళ్ల పిల్లలనాటిమాట. అప్పటోళ్ల మోజదెట్టగుంటదో? మాలాగే పచ్చని నీడనే ఉంటరో, బవంతులే కట్టుకుంటారో.

'మా చేపయ్య బావ కట్టుకున్నట్టు'

అది బావ మోజు కాదుండీ,

మాతో బాటే ఉంటనన్న దానికి ఆచార్లుగారు ఒప్పుగోలే! కొన్నాళ్ల పాటు నాలుగోడల మజ్జెనా నిదరోవడం, ఒంటరోడు కనుక, అలవాటుకొద్దీ ఆడ ఉంటున్నాడు కానీ, రేపీ పాటికి, మాయింటి పక్కకిరాడూ: ముందలగనే చేపయ్య బావకో యిల్లు కేటాయించాంగా యెప్పుడన్నా, యిల్లు వాడుకుంటూనే ఉన్నాడుగా! నలుగురూ జేరి కష్టంసుఖం జెప్పుకునేది, ఆడనేగంద.

... యిదిగో, యిదే మానీడపట్టూ!'

యిద్దరూ, లోపలికి అడుగుపెట్టారు.

కావడానికి అది నిట్టాళ్ళపాక కాని, లోపల ఎంత శుచి, ఎంత శుభ్రత! పైగా ఆవేకళ!

ముందర అర, తగుపాటి విశాలంగా ఉంది చుట్టూ నడుం ఎత్తు, గిలాచీ చేసిన రాతిగోడ; గోడలనిండా సందులేకుండా రంగురంగుల సుద్దతో జేగురుతో వేసిన దేవతామూర్తుల బొమ్మలు లక్ష్మీ సరస్వతీ, పార్వతీ, వినాయకుడు రామపంచాయతనం. శివపార్వతి లీలా నాట్యం, రాసక్రీడ

...akrishna

## ...లు

...
...లవ భట్ల కృష్ణారా...
...పు శ్రీహరిరావు
మల్లా...
...రామకృష్ణ...
ఎస్. "
...నారాయణ చౌదరి
ఎస్. రామయ్య
ఆదివిష్ణు
సోంబాబు
...టుల రామచంద్రయ్య
...చ్చిబాబు
"
"
"
"
"
శివరాజు సుబ్బలక్ష్మి
జయశంకర్ ప్రసాద్
మల్లాది రామకృష్ణశాస్త్రి
"
"
"

## మహా న...

భవిష్యద్దర్శనం
నగ్ననగరం
పెద్దకొడుకు
కృష్ణాతీరం
తేజోమూర్తులు
అను...గానికి
వందేమాతరం
తొలిచుఖిలి
మనసు – మమత
మనుషులూ – మనసులూ

## కథలు

యు...పాశం
పూదివవ్రకం–వాడనిపుష్పం
అనురాగప్రస్తారం
రస్సెల్ కంకితమైన రెండు కథలు
పొగలేని నిప్పు
పశ్చాత్తాపం లేదు
కావ్యసుందరి కథ
మమత
పదకేళిక
సర్వమంగళం
మణిదీపాలు
రవిచం... క

ఆదర్శ గ్రం... మండలి.
విజయ... ...2.